క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న వంగ రవీందర్

ఓదెల: మండలంలోని పొత్కపల్లికి చెందిన ఉద్యమకారుడు వంగ రవీందర్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నివాసంలో శనివారం కాంగ్రెస్‌లో చేరాడు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆక ర్షితుడై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు రవీందర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన సిగ్న్విత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గిరిజ తెలిపారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో నవంబర్ 6న జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 16 నుంచి మెదక్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ మంజుల, పీఈటీ స్వప్నరావు, పీడీ అంజలి విద్యార్థిని అభినందించారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి సహకరించాలి

సుల్తానాబాద్: సుల్తానాబాద్ అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు అందరూ సహకరించాలని జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ కోరారు. పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈనెల 18 నుంచి అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదానం, (అయ్యప్ప స్వామి దీక్షాపరులకు బిక్ష) మాల విరమణ అయ్యేవరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అయ్యప్ప ఆలయ కమిటీని నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా అంతటి అన్నయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐల రమేశ్, శనిగరపు శంకరయ్య, అధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాటేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దుగ్యాల సంతోష్‌రావు, కోశాధికారిగా అల్లం సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా లెక్కల గంగాధర్, పల్లా సురేశ్, గరిగె శ్రీనివాస్, ఎర్రవెల్లి సుధీర్‌రావు నియామకమయ్యారు. అయ్యప్పస్వామి దీక్షాపరులు సతీశ్, రవీందర్, శ్రీధర్, బండారి సూర్య, రాజు ఉన్నారు.

విద్యార్థులకు క్విజ్‌పోటీలు



వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: జిల్లా గ్రంథాలయంలో శనివారం 7వ, 8వ తరగతుల విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. సీఆర్పీ వెంకటేశం, ఉపాధ్యాయులు కనకయ్య, సిబ్బంది గఫార్, యూసుస్ఖాద్రీ, స్వరూప, సంపత్ ఉన్నారు.

అందుబాటులో విత్తనాలు

పాలకుర్తి: మండల పరిధిలోని పుట్నూర్ డీసీఎంఎస్ కార్యాలయంలో రైతులకు యాసంగి సీజన్‌కు కావాల్సిన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఎంటీయూ–1010, జేజీఎల్–24423, కేఎన్ఎం–118, కేఎన్ఎం–1638 రకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు పుట్నూర్ గ్రామంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సదస్సు జయప్రదం చేయాలి

గోదావరిఖని: మతోన్మాద వ్యతిరేక సదస్సు విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కోరారు. స్థానిక ఐఎఫ్‌టీయూసీ యూనియన్ కార్యాలయంలో శనివారం వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 21న గోదావరిఖనిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, నాయకులు కె.రాజన్న, జూపాక శ్రీనివాస్, గుండేటి మల్లేశం, గౌతం గోవర్ధన్, చంద్రశేఖర్, వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఐ.కృష్ణ, ఇ.నరేశ్, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, ఎం.దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, వైకుంఠం పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన

రామగుండం: కుందనపల్లి గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా విద్యాలయం విద్యార్థినులకు శనివారం చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధులు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, ఈవ్‌టీజింగ్, బాల కార్మికులు, బడిబయట ఉన్న పిల్లలు తదితర అంశాలపై వివరించారు. చైల్డ్‌లైన్ కేస్ వర్కర్ బి.మమత, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్ ఉన్నారు.

నగరాభివృద్ధిలో పాలుపంచుకోవాలి

- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



సమీక్షలో ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్, నగర మేయర్

కోల్‌సిటీ: ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు వాటి నిర్వహణ, అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రభుత్వరంగ సంస్థలు సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ పాలు పంచుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం సాయంత్రం కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసీ) అరుణశ్రీ, మేయర్ బంగి అనిల్‌కుమార్‌తో కలిసి వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశ్రమలకు చెందిన క్వార్టర్లతోపాటు పరిసరప్రాంత డివిజన్లలోని ప్రైవేట్ ఇళ్లల్లో కూడా పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాలు తదితర సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే సీఎస్ఆర్ నిధులు కూడా నగర అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న కూడళ్లలో జాగ్రత్తలు చేపట్టాలని, రోడ్లపై అడ్డుగా ఉన్న టవర్లు, విద్యుత్ స్తంభాలను తరలించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వారంరోజుల్లోగా క్రమబద్ధమైన ప్రణాళిక రూపొందించుకొని నగరపాలక సంస్థతో సమన్వయం చేసుకొని, ఆయా ప్రభుత్వరంగ సంస్థలు పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేసిన వీధి లైట్లు వెలగడానికి విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. సమావేశంలో రామగుండం మండల తహసీల్దార్ కుమారస్వామి, నగరపాలక సంస్థ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, సింగరేణి ఆర్జీ–1, ఆర్జీ–2 అధికారులు వరప్రసాద్, జితేందర్ సింగ్, ఎర్రన్న ఎన్టీపీసీ అధికారులు సూర్యనారాయణ, ప్రవీణ్ చౌదరి, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు వెంకటరెడ్డి, వంశీకృష్ణ, ట్రాన్స్‌కో అధికారులు ప్రభాకర్, శ్రీనివాస్, రమేశ్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభం



అన్నదానం ప్రారంభిస్తున్న మనాలీఠాకూర్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం ఆలయంలో గణపతి హోమం, మాలధారణ నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సిగ్ సతీమణి మనాలీఠాకూర్ బిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిత్య అన్నదానానికి రూ.10వేల విరాళం అందించారు. ఆలయ ప్రధాన గురుస్వామి అనుముల భద్రయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయంలో శనివారం నుంచి 2025 జనవరి14 వరకు ఆలయంలో నిత్య అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

మంథని గురుకులం విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం

మంథని: ములుగు జిల్లా జాకారంలో ఇటీవల నిర్వహించిన కాళేశ్వరం జోనల్ మీట్‌లో మంథనిలోని సాంఘిక సంక్షేమ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. శనివారం గురుకుల పాఠశాల ప్రాంగణంలో జోనల్ మీట్‌లో సత్తా చాటిన విద్యార్థులను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, పీడీ రమేశ్, పీఈటీ పుష్పలత ఉన్నారు.

ఏఐటీయూసీ సివిల్ విభాగం కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్



గోదావరిఖని: ఆర్జీ–1 సివిల్ విభాగం ఏఐటీయూసీ కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో శనివారం జరిగిన సివిల్ డిపార్టుమెంటు యూనియన్ డెలిగేట్ల సమావేశంలో దాసరి శ్రీనివాస్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో యూనియన్ సివిల్ విభాగం కార్యదర్శిగా ఎంపిక చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఉపకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, సలహాదారు వెంకటేశ్వర్లు, ఆరెల్లి పోషం, మాదన మహేశ్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో గణపతి హోమం

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ సముదాయంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయ సన్నిధానంలో శనివారం గణపతి హోమం నిర్వహించారు. కార్తీకమాసంలో పలువురు భక్తులు అయ్యప్ప మాలధారణ స్వీకరించేందుకు ముందు ఏటా తొలుత గణపతి హోమం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగానే అయ్యప్ప గురుస్వామి గోపగాని రాములుగౌడ్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించిన తర్వాత పలువురు స్వాములు అయ్యప్ప మాలధారణ స్వీకరించారు. వేడుకల్లో ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ, గురుస్వామి కట్కూరి ఆత్మలింగం పాల్గొన్నారు.

గ్రూప్–3 పరీక్షలకు ఏర్పాట్లు

సుల్తానాబాద్: గ్రూప్–3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల రీజినల్ కఆర్డినేటర్ లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. మున్సిపల్ కార్మికులతో పరిసరాలు శుభ్రం చేయించారు.

న్యాయవాదులకు వ్యాసరచన పోటీలు

మంథని: తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ న్యాయ విభాగం చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని న్యాయవాదులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ స్టేట్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ చంద్రుపట్ల రమణకుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ప్రవేశాల కోసం టీపీసీసీ న్యాయ విభాగాన్ని సంప్రదించాలన్నారు. ఈనెల 20లోగా ఆన్‌లైన్‌లో ఆర్టికల్స్ పంపించాలని పేర్కొన్నారు. రాష్ట్ర కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి, మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి పాల్గొన్నారు.

నియామకం

జ్యోతినగర్: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా(హెచ్ఆర్‌సీఐ) జిల్లా ఫోర్ట్ వెల్ఫేర్ సెక్రటరీగా జాగటి శాంతను నియమిస్తూ నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, నేషనల్ జనరల్ సెక్రటరీ నందం నర్సింహులు నియామక ఉత్తర్వులు శనివారం విడుదల చేశారు.

బాలకార్మిక నిర్మూలన చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి

మంథని: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మంథని కోర్టు ఆవరణలో బాలకార్మిక నిర్మూలన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 14ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఉచిత, నిర్బంధ విద్య అవకాశం కల్పించినట్లు వక్తలు పేర్కొన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతిగౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, సత్యనారాయణ, రమణకుమార్‌రెడ్డి, ఆంజనేయులు, సుభాష్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్జీ–2 జీఎం



మొక్క అందజేస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్‌ను శనివారం ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్క అందజేసి ఏరియాలో జరుగుతున్న పనుల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. జీఎం వెంట ఎస్‌వోటూ రాముడు ఉన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ఆర్జీ–1 జీఎం

గోదావరిఖని: అడిషనల్ కలెక్టర్ దాసరి వేణును శనివారం ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. జీఎం వెంట ఎస్టేట్స్ డీజీఎం కుమారస్వామి, సాంబశివరావు ఉన్నారు.

పరామర్శ

జ్యోతినగర్: ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకుడు బాబర్ సలీంపాషా ఇటీవల అనారోగ్యానికి గురవడంతో శనివారం రాత్రి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కుమార్ ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేను బాబర్ సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

• స్థానికులకు ఉపాధి కల్పించాలి

రామగుండం: ఎన్టీపీసీలో నూతనంగా నిర్మితమవుతున్న విద్యుత్ కేంద్రాల్లో స్థానికులకు 70శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేశ్ కోరారు. పెద్దంపేటలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవైఎల్ భూషణవేణి కృష్ణ, రాష్ట్ర నాయకుడు కట్ట తేజేశ్వర్, కొట్టె తిరుపతి, బండి అశోక్, అనిల్, అభి ఉన్నారు.

• యువకుడికి సన్మానం

రామగిరి: ఇటీవల విడుదల చేసిన గ్రూప్–4 ఫలితాల్లో జిల్లాస్థాయిలో 176వ ర్యాంకు సాధించి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన కల్వచర్లకు చెందిన పందిళ్ల శ్రీధర్‌ను మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి శనివారం సన్మానించారు.

• ఆశ్రమ చిన్నారులకు స్వెటర్ల పంపిణీ

రామగుండం: పట్టణంలోని తబితా అనాథ ఆశ్రమంలో శనివారం అక్షర, కేకే గ్రూపు చైర్మన్ కోట కుమార్ జన్మదినం పురస్కరించుకొని చిన్నారులకు స్వెటర్లు అందజేశారు. అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త మద్దెల దినేశ్, ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్ ఉన్నారు.

• ప్రజావంచన నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ప్రజా వంచన నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అనిల్ కోరారు.

• హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

రామగిరి: హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా వంచన దినాలకు సంబంధించి శనివారం సెంటినరీకాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. రవీందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మంథని ఇన్‌చార్జి పుట్ట మధు ఆదేశాల మేరకు డిసెంబర్ 2న రామగిరి మండల కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా వంచన దినాలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాదరబోయిన కుమార్‌యాదవ్, నాయకులు భాస్కర్, కిరణ్, శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

• ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి గ్రామపరిధి ముల్కలపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయం సమీపంలో రామగిరి మండలం వకీల్‌పల్లె పునరావాస కాలనీకి చెందిన మోత్కూరి శ్రీనివాస్(55)అనారోగ్య కారణాలతో శుక్రవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. అదే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమాన్‌పూర్ ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

• ఆలయంలో చోరీ

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి అమ్మవారి మెడలోని రూ.20వేల విలువగల పుస్తెలతాడు ఎత్తుకెళ్లినట్లు గౌడ కులస్తులు పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఎల్లమ్మ ఆలయంలో శబ్దాలు రావడంతో సమీపంలోని నివాసులు చూసి ఎల్లమ్మ ఆలయ పూజారికి సమాచారం అందించారు. రాత్రి ఆలయం వద్దకు గౌడ పెద్దలు వచ్చి ఆలయంలో వ్యక్తి ఉన్నట్లు గుర్తించారు. ఆలయంలో ఉన్న వ్యక్తి విద్యుత్ సరఫరా నిలిపివేసి అక్కడి నుంచి పరారయ్యాడు. గౌడ పెద్దలు డయల్ 100కు కాల్ చేసి విషయం తెలిపారు. కమాన్‌పూర్ ఎస్సై ప్రసాద్ సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిశీలించగా ఓ వ్యక్తికి సంబంధించిన సెల్‌ఫోన్‌తో పాటు ఆధార్ కార్డు దొరికాయి. గౌడ పెద్దలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

కాల్వశ్రీరాంపూర్: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాగమల్ల సురేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

• మెగా జాబ్‌మేళా

ధర్మారం: మండల కేంద్రంలో అలయన్స్‌క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమరథనం ట్రస్టు ఫర్ ది డిసబుల్డ్ అండ్ ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూకు నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలను యాక్సిస్ బ్యాంక్, మెడ్‌ప్లస్, టాటా స్టైవ్ కంపెనీ వారు ఎలక్ట్రికల్ ఉద్యోగాలకు, టూరిజం అండ్ హాస్పిటల్ మెనేజ్‌మెంట్ సంస్థలు నిర్వహించాయి.

• డీవైఎస్‌వోకు సన్మానం

సుల్తానాబాద్: కరీంనగర్ జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్‌గౌడ్‌ను జిల్లా క్రీడా కార్యాలయంలో శనివారం సత్కరించారు. బేస్‌బాల్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎండీ యూనిస్ పాషా, ఖోఖో సంఘం రాష్ట్ర రెఫరీ బోర్డు కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు బిట్ర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్, పెద్దపల్లి టగ్ ఆఫ్ వార్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సంపత్ కుమార్ ఉన్నారు.



జూలపల్లి: మండల కేంద్రంలోని బాలికల వసతి గృహం ఎదుట 100మీటర్ల రోడ్డు చెడిపోగా, గతేడాదిన్నర క్రితం తవ్వి కంకర పోశారు. తారు వేయాల్సిన గుత్తేదారు వేయకపోవడంతో వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము లేచి ఇంటి యజమానులతో పాటు రోడ్డు వెంట వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే తారు వేసేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఓబీ బండలు పడకుండా పటిష్ట ఏర్పాట్లు

సాక్షి స్పందన



బ్రిడ్జిపై మెస్ ఏర్పాటు చేసి ఐరన్ రేకులు బిగించిన యాజమాన్యం

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్ ఓసీపీ–3లో ఈనెల 6న తృటిలో ప్రమాదం తప్పింది. ఈ విషయాన్ని 'సాక్షి' వెలుగులోకి తీసుకువచ్చింది. బ్రిడ్జిపై నుంచి ప్రయివేట్ ఓబీకి చెందిన వోల్వో భారీ వాహనాలు మట్టి లోడ్‌తో వెళ్తుంటాయి. బ్రిడ్జి కింద నుంచి డంపర్లు, జీపు, వ్యాన్లు వెళ్తుంటాయి. అయితే బ్రిడ్జిపైన ఇరువైపులా సరైన మెస్ లేకపోవడంతో ఓబీ లోడుతో వెళ్తున్న సమయంలో భారీ బండ పై నుంచి కింద పడింది. అదే సమయంలో కొద్దిదూరం నుంచి క్యాంపర్ వెళ్తోంది. అదృష్టవశాత్తు ముందే బండపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీనిపై స్పందించిన అధికారులు బ్రిడ్జిపై నుంచి రాళ్లు కింద పడకుండా ఏర్పాట్లు చేశారు. కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: ఏరియాలోని నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించేందుకు అధికారులంతా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య ఆదేశించారు. ఏరియాలోని అన్నివిభాగాల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలు పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతీఒక్కరు సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం రాముడు, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీల్‌పల్లి గని ప్రాజెక్టు అధికారి ఎ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఓసీపీ–3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



నూతన కమిటీ సభ్యులతో ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని టీబీజీకేఎస్ ఆర్జీ–2ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఓసీపీ–3 ఎస్అండ్‌డీ కార్మికులతో శనివారం నిర్వహించిన సమావేశంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. అనంతరం ఓసీపీ–3 ఎస్అండ్‌డీ నూతన పిట్ కమిటీని ప్రకటించారు. గౌరవ సలహాదారుడిగా శ్రీనాథ్, పిట్ సెక్రటరీ శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీలు సదయ్య, ప్రవీణ్, సెక్షన్ ఇన్‌చార్జి లింగారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజమౌళి, తోట కొమురయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

పర్సనల్, సివిల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని: సింగరేణివ్యాప్తంగా ఉన్న పర్సనల్, సివిల్ విభాగం అధికారులతో శనివారం కార్పొరేట్ జీఎం పర్సనల్ కవితానాయుడు, సివిల్ జీఎం టి.సూర్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏరియాల కాంట్రాక్టర్ల ఉద్యోగుల జీతాల ఖాతాలు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు మార్చడం, కాంట్రాక్టు ఉద్యోగుల గైర్హాజరు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. వేర్వేరుగా జరిగిన ఈ సమావేశంలో ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఐఈడీ అధికారి ఆంజనేయులు, ఆర్జీ–2 పర్సనల్ డీజీఎం ఎస్.అనిల్‌కుమార్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, డీవైపీఎం వంశీధర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

పాలకుర్తి: బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈప్రాంతంలో కొంతకాలంగా బైకు దొంగతనాలు జరుగుతున్నాయి. దీనికి తోడు స్థానికంగా ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్టాండ్ బైక్‌స్టాండ్‌గా మారిపోయింది. ఈ విషయాన్ని స్థానిక ఎస్సై స్వామికి తెలపగా ఆయన స్పందించి బస్టాండ్‌లో బైకులు నిలపకుండా చర్యలు చేపట్టారు. బస్టాండ్‌ను కమ్మేసిన చెట్లకొమ్మలు తొలగించారు. దీంతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

ఏబీవీపీ నాయకుల అరెస్ట్

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీసులు యైటింక్లయిన్‌కాలనీ ఏబీవీపీ నాయకులను శనివారం అరెస్ట్ చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్యకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా ఉదయం ఏబీవీపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఏబీవీపీ నాయకులు ఆకుల శశికుమార్, ప్రశాంత్, అనిల్‌కుమార్, కుమార్‌గౌడ్ ఉన్నారు. కాగా వారికి బీజేపీ నాయకులు మూకిరి రాజు, శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, గట్టయ్య, దేవేందర్, పాషా, వెంకటేశ్, యుగేందర్ సంఘీభావం తెలిపారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామంలో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలను శనివారం తనిఖీ చేశారు. ఓదెల గ్రామం మీదుగా పలు గ్రామాలకు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలు లేని పలువురు వాహనదారులకు జరిమానా విధించారు.